RNI-TELTEL/2017/72695

4 అక్టోబర్ 2023

# శుభ తెలంగాణ

బుధవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :211

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.



## కేసీఆర్ ఫ్యామిలీ అవినీతి మొత్తాన్ని కక్కిస్తా


# ఒక్క ఛాన్స్ ఇవ్వండి

- కేసీఆర్ తనను కలిసి ఎన్డీయేలో చేరుతానని చెప్పారన్న ప్రధాని మోదీ
- కేటీఆర్‌ను ఆశీర్వదించాలని తనకు చెప్పారని వ్యాఖ్య
- ఇది రాజరికం కాదని, ప్రజలు ఆశీర్వదిస్తే పాలకులు అవుతారని కేసీఆర్‌తో చెప్పానన్న మోదీ
- తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని హామీ
- ప్రపంచానికి కరోనా వ్యాక్సీన్ అందించిన ఘనత తెలంగాణదేనని వ్యాఖ్య
- తెలంగాణ కోసం ఎంతోమంది బలిదానం చేస్తే ఒక కుటుంబం దోచుకుంటోందని ఆరోపణ

మీకో రహస్యం చెబుతున్నా, జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత కేసీఆర్ వచ్చి నన్ను కలిశారు

హైదరాబాద్(శుభ తెలంగాణ): జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ స్థానాలు గెలిచిన తర్వాత సీఎం కేసీఆర్ వచ్చి తనను కలిశారని, ఎన్డీయేలో చేరుతానని చెప్పారని ప్రధాని నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిజామాబాద్ జిల్లా పర్యటనలో ఉన్న ప్రధాని ఇందూరు గిరిరాజ్ కళాశాలలో ఏర్పాటు చేసిన బీజేపీ జనగర్జన సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇంతకుముందు చెప్పని రహస్యం ఇవాళ చెబుతున్నానని, కేసీఆర్ తనను కలిసి ఎన్డీయేలో చేరుతానని చెప్పారని, కేటీఆర్‌ను ఆశీర్వదించాలని కోరారని అన్నారు. అయితే ఇది రాజరికం కాదని, బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునేది లేదని తేల్చి చెప్పానన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తేనే పాలకులు అవుతారని చెప్పానని తెలిపారు. జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత తెలంగాణ తరపున గట్టిగా పోరాడాలని బీజేపీ నిర్ణయించినట్లు చెప్పారు.

వివరాలు 2లో..




## భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ బహుమతి

- అమెరికా, జర్మనీ, స్వీడన్ శాస్త్రవేత్తలను వరించిన నోబెల్
- ఫెర్రీ అగోస్తిని, ఫెరెన్స్ క్రౌజ్, అన్నె ఎల్ హ్యూలియర్‌లకు నోబెల్ బహుమతి
- నోబెల్ గ్రహీతలకు 11 మిలియన్ల స్వీడిష్ క్రౌన్స్

హైదరాబాద్(శుభ తెలంగాణ): 2023 ఏడాదికి గాను భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి ముగ్గురిని వరించింది. భౌతికశాస్త్రంలో ఈ అవార్డును రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ మంగళవారం ప్రకటించింది. అమెరికాకు చెందిన పెర్రీ అగోస్తిని, జర్మనీకి చెందిన ఫెరెన్స్ క్రౌజ్, స్వీడన్‌కు చెందిన అన్నె ఎల్ హ్యులియర్‌కు ఈ సంవత్సరానికి నోబెల్ ప్రకటించారు. ఒక పదార్థంలో ఎలక్ట్రాన్ డైనమిక్స్ అధ్యయనం కోసం కాంతి యొక్క ఆటో సెకండ్ పల్స్‌ను ఉత్పత్తి చేసే ప్రయోగాత్మక పద్ధతులకు గాను వీరిని నోబెల్ వరించింది. ఈ ఏడాది నోబెల్

వివరాలు 2లో..


## నేపాల్‌లో భూకంపం..

ఢిల్లీ, లక్నో తదితర ప్రాంతాల్లో కంపించిన భూమి

రిక్టర్ స్కేల్‌పై 6.2 తీవ్రతతో నేపాల్‌లో భూకంపం

భూకంప కేంద్రాన్ని నేపాల్‌లో గుర్తించినట్లు తెలిపిన నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ

మధ్యాహ్నం గం.2.51 సమయానికి కంపించిన భూమి



హైదరాబాద్(శుభ తెలంగాణ): నేపాల్‌లో మంగళవారం రిక్టర్ స్కేల్ పై 6.2 తీవ్రతతో భూ కంపం సంభవించింది. అనం తరం ఢిల్లీలో ప్రకంపనలు వచ్చాయి. భూకంప కేంద్రాన్ని నేపాల్‌లో గుర్తించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీపేర్కొంది. '3-10-2023 మధ్యాహ్నం 2.51 గంటలకు నేపాల్‌లో 6.2 తీవ్రతతో భూకంపం సంభవించింది' అని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ ఓ ప్రకటనలో తెలిపింది. దీంతో ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో ప్రకంపనలు చోటు చేసుకున్నాయని వెల్లడించింది. ఉత్తర ప్రదేశ్‌లోని లక్నో, హాపూర్, అమ్రోహా ప్రాంతాల్లోను ప్రకంపనలు వచ్చాయని తెలిపింది.

## ప్రపంచంలోనే అత్యంత పొడవైన ఎలక్ట్రిక్ ట్రాలీ బస్సులో ప్రయాణించిన నితిన్ గడ్కరీ...

చెక్ రిపబ్లిక్ దేశంలో నితిన్ గడ్కరీ పర్యటన

ప్రేగ్ నగరంలో ఎలక్ట్రిక్ ట్రాలీ బస్ టెస్ట్ రైడ్

మెరుగైన రవాణా ప్రత్యామ్నాయాలుగా ఈ బస్సులను అభివర్ణించిన గడ్కరీ

ఖర్చు తక్కువ అని వెల్లడి



హైదరాబాద్(శుభ తెలంగాణ): కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ యూరప్ దేశం చెక్ రిపబ్లిక్ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో ఆసక్తికర ఫొటోలు, వీడియోను పంచుకున్నారు. ప్రపంచంలోనే అత్యంత పొడవైన ఓవర్ హెడ్ పవర్ ఎలక్ట్రిక్ ట్రాలీ బస్సులో టెస్ట్ రైడ్ లో పాల్గొన్నట్టు వెల్లడించారు. ప్రేగ్ నగరంలో

వివరాలు 2లో..

## నేను సీఎం కావడానికి మోదీ అనుమతి అక్కర్లేదు, ప్రధాని వద్దకు వెళ్తే రికార్డ్ చేయాలి

- నన్ను ఆశీర్వదించాలని కేసీఆర్ చెప్పారంటూ ప్రధాని అబద్దాలు మాట్లాడారన్న కేటీఆర్
- ప్రధాని మోదీ యాక్టింగ్‌కు ఆస్కార్ అవార్డు వస్తుందంటూ ఎద్దేవా
- తెలంగాణ గురించి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని విమర్శ
- ఎన్డీయే మునిగిపోయే నావ.. ఎవరూ ఎక్కాలనుకోరని వ్యాఖ్య


వివరాలు 2లో..



## మోదీ నోట చీకటి మిత్రుడి మాట బయటకు వచ్చింది

- కేసీఆర్‌పై మోదీ వ్యాఖ్యల దుమారం.. స్పందించిన రేవంత్ రెడ్డి
- ఇప్పటికైనా ముసుగు తొలగి, నిజం బయటకు వచ్చిందన్న టీపీసీసీ చీఫ్
- మోదీ-కేసీఆర్‌లది చీకటి బంధమని విమర్శ

వివరాలు 2లో..



## కేసీఆర్ ప్రభుత్వానికి చరమగీతం పాడుతాం



హైదరాబాద్(శుభ తెలంగాణ): ":రైతుల సంక్షేమం, మేలు కోసం కేంద్ర ప్రభుత్వం పసుపుబోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసు కుందన్నారు కేంద్రమంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి. పసుపు బోర్డు తీసుకురావా లని గతంలో ఏ ప్రభుత్వాలు కూడా ఆలోచించలేదని, పట్టించుకోలేదని అన్నారు. రైతులందరి తరపున ప్రధాని

వివరాలు 2లో..

# కేసీఆర్ ఫ్యామిలీ అవినీతి మొత్తాన్ని కక్కిస్తా : ఒక్క ఛాన్స్ ఇవ్వండి

- మొదటి పేజి తరువాయి

తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. ఆసుపత్రులు, రైల్వే లైన్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. కొన్ని రోజుల క్రితమే మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం లభించిందన్నారు. భరతమాత రూపంలో ఈ సభకు వచ్చిన వారందరికీ మోదీ అభినందనలు తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో రావడం తన అదృష్టమన్నారు. తెలంగాణ తల్లులు, చెల్లెమ్మలు ఓట్ల రూపంలో బీజేపీని ఆశీర్వదించాలని కోరారు. తెలంగాణ ప్రజల్లో ఎంతో శక్తిసామర్థ్యాలు, తెలివితేటలు ఉన్నాయన్నారు. ప్రపంచానికి కరోనా వ్యాక్సీన్ అందించిన ఘనత హైదరాబాద్‌దే అన్నారు. ఎంతోమంది బలిదానంతో తెలంగాణ ఏర్పడిందని, కానీ ఓ కుటుంబం రాష్ట్ర సంపదను దోచుకుంటోందన్నారు. కేసీఆర్, ఆయన కొడుకు, మేనల్లుడు, కూతురు మాత్రమే తెలంగాణ రాష్ట్రంలో ధనికులయ్యారని ఆరోపించారు. ఈ కుటుంబ పాలనకు తెలంగాణ యువత మరోసారి అవకాశం ఇవ్వవద్దని పిలుపునిచ్చారు.

సీఎం కేసీఆర్ ఫ్యామిలీని టార్గెట్ చేశారు ప్రధాని మోదీ. రెండు సార్లు.. పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తున్న కేసీఆర్ ఫ్యామిలీ చేసిన అవినీతిని కక్కిస్తానని.. తెలంగాణ ప్రజల కాళ్ల దగ్గర.. కేసీఆర్ అవినీతి సొమ్మును పెడతానంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు మోదీ. నిజామాబాద్ లో జరిగిన బీజేపీ భారీ బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని మోదీ.. ఈ వ్యాఖ్యలు చేయటం సంచలనంగా మారింది. తెలంగాణ వచ్చింది.. తెచ్చుకున్నది ప్రజల బాగోగుల కోసం అని.. కేసీఆర్ కుటుంబం కోసం కాదంటూ కామెంట్స్ చేశారు మోదీ. బీఆర్ఎస్ పార్టీ దోచుకున్న సొమ్మునంతా లెక్కతీస్తా.. నాపై నమ్మకం ఉంచి తెలంగాణలో బీజేపీకి ఒక్క అవకాశం.. ఒక్క ఛాన్స్ ఇవ్వాలని ప్రజలను కోరారు మోదీ. ప్రతి విషయంలో తెలంగాణ జనానికి బీజేపీ అండగా ఉంటుందని.. ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం బీజేపీ కట్టుబడి ఉందన్నారు మోదీ. తెలంగాణలో కుటుంబ పాలన నడుస్తుందని.. కేసీఆర్, అతని కొడుకు, బిడ్డ, అల్లుడుతో పాటు రాష్ట్రాన్ని దోచుకోవటానికి ఎవరూ మిగల్లేదంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు మోదీ.

తెలంగాణ అభివృద్ధి కోసం బీజేపీ కట్టుబడి ఉందన్నారు ప్రధాని మోదీ. రాష్ట్రంలో ఆస్పత్రులు, కొత్త రైల్వే లైన్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఎంతో మంది బలిదానాలతో తెలంగాణ సాకారమైందన్న మోదీ.. రాష్ట్ర ప్రజల సంపదను ఓ కుటుంబం దోచుకుంటోందని విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన ప్రతిఫలాన్ని ఒక కుటుంబమే అనుభవిస్తోందని, కేసీఆర్, ఆయన కుమారుడు, కుమార్తె, అల్లుడు మాత్రమే ధనికులయ్యారని ఆరోపించారు. తెలంగాణ యువత కుటుంబ పాలనకు మరో అవకాశం ఇవ్వొద్దని మోదీ పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా పర్యటనలో ఉన్న మోదీ.. ఇందూరు గిరిరాజ్ కళాశాలలో ఏర్పాటు చేసిన బీజేపీ జనగర్జన సభలో ప్రసంగించారు.దేశం మొత్తం కాంగ్రెస్ పార్టీని విస్మరిస్తోందన్నారు మోదీ. బీఆర్ఎస్ తో కాంగ్రెస్ చీకటి పొత్తు పెట్టుకుందన్నారు. కేంద్రం ఇచ్చే నిధులను బీఆర్ఎస్ సర్కార్ లూటీ చేస్తోందని ఆరోపించారు. కర్నాటకలో కాంగ్రెస్ కు బీఆర్ఎస్ నిధులు పంపిందన్నారు. తెలంగాణ ప్రజలను దోచి.. బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ కు నిధులు ఇస్తోందని ఆరోపించారు. వందకు వందశాతం నిజం చెప్పడానికే తాను తెలంగాణకు వచ్చానన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని దోపిడీ స్వామ్యంగా మార్చారని, ప్రజాస్వామ్యాన్ని కుటుంబ స్వామ్యంగా మర్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం కబ్జా పెట్టిందన్నారు. కుటుంబ పాలనతో యువత నష్టపోతోంద న్నారు. తెలంగాణ యువకులకు ఎలాంటి అవకాశం దొరకడం లేదన్నారు. సామాన్యుల గురించి ఆలోచించి పని చేసేది ఒక్క బీజేపీ పార్టీనే అని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓటమి ఖాయం.. పోవడం ఖాయం అన్నారు. బీఆర్ఎస్.. కాంగ్రెస్ కు బీ టీమ్ గా మారిందన్నారు మోదీ.

# నేను సీఎం కావడానికి మోదీ అనుమతి అక్కర్లేదు, ప్రధాని వద్దకు వెళ్తే రికార్డ్ చేయాలి

తనను ఆశీర్వదించాలని తన తండ్రి, సీఎం కేసీఆర్ చెప్పారని ప్రధాని మోదీ అబద్ధాలు చెప్పారని, తాను ముఖ్యమంత్రి కావడానికి ఆయన అనుమతి అక్కరలేదని మంత్రి కేటీఆర్ అన్నారు. ఏడు పదుల వయస్సులో ప్రధాని అబద్ధాలు చెబుతున్నారన్నారు. ఈ అబద్ధాలతో ఆయన తన పదవి గౌరవాన్ని తగ్గించుకున్నారన్నారు. నిజామాబాద్ సభలో ఆయన చెప్పినవన్నీ అబద్ధాలేనని, ఆయన యాక్టింగ్‌కు ఆస్కార్ తప్పకుండా వస్తుందని ఎద్దేవా చేశారు. ఆయన స్క్రిప్ట్ రాస్తే సినిమాలు తప్పకుండా విజయం సాధిస్తాయన్నారు.

తెలంగాణ గురించి పూర్తిగా తెలుసుకోకుండా మిడిమిడి జ్ఞానంతో మాట్లాడారని మండిపడ్డారు. ప్రధాని స్థాయిలో ఉన్న వ్యక్తులు అబద్ధాలు చెప్పడం సరికాదన్నారు. ఇక నుంచి ఎవరైనా ప్రధాని మోదీని కలిసినప్పుడు వారి మధ్య జరిగే సంభాషణను రికార్డ్ చేసుకుంటే మంచిదన్నారు. ఎన్డీయేలో కలవాలని ఎవరూ అనుకునే పరిస్థితి లేదని, ఆ కూటమి నుంచే పార్టీలు బయటకు వచ్చాయన్నారు. ఎన్డీయే నుంచి బయటకు వచ్చిన పార్టీల పైకి ఈడీ, సీబీఐని ప్రయోగిస్తున్నారని ఆరోపించారు. బీజేపీలో చేరిన వారిపై ఏమైనా కేసులు ఉంటే వెనక్కి పడిపోతున్నాయన్నారు. ఈ తొమ్మిదేళ్లలో తెలంగాణకు ఏం ఇచ్చారో చెప్పాలన్నారు. బీజేపీ అంటే బిగ్గెస్ట్ జూమ్లా పార్టీ అని విమర్శించారు. ఎన్డీయే మునిగిపోయే నావ అని, అలాంటి దానిని ఎక్కాలని ఎవరూ అనుకోరన్నారు.

# కేసీఆర్ ప్రభుత్వానికి చరమగీతం పాడుతాం

- మొదటి పేజి తరువాయి

మోదీకి ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. రాబోయే రెండు నెలల్లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎన్నో పోరాటాలు, మరెన్నో త్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఒక కుటుంబం పాలైందన్నారు. ప్రజలందరూ సాలు కేసీఆర్.. సెలవు కేసీఆర్ అనే ఆలోచనతో ఉన్నారని చెప్పారు కిషన్ రెడ్డి. తెలంగాణలో మోదీ నాయకత్వంలో కాషాయ జెండాఎగరాలని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీని, బీఆర్ఎస్ పార్టీని, సోనియాగాంధీ కుటుంబాన్ని, కేసీఆర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రజలు కోరుకోవడం లేదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే బీజేపీ పార్టీని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. మోదీ నాయకత్వంలో గోల్కండ కోటలో కాషాయ జెండాఎగరాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు బీజేపీపై ఎన్ని ఆరోపణలు చేసినా రాష్ట్ర ప్రజలు తమకు మద్దతుగా ఉన్నారని చెప్పారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ కు ఓట్లు వేస్తే బీఆర్ఎస్ కు సీట్లు అవుతాయన్నారు. రాష్ట్రంలో బీజేపీని ప్రత్యామ్నాయ శక్తిగా నిలుపుతుంటే... తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలందరూ బీజేపీని బలపర్చాలని, ప్రధాని మోదీ నాయకత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వానికి చరమగీతం పాడుతామన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అవినీతి పార్టీలు, కుటుంబ పార్టీలు అని ఆరోపించారు. రెండు పార్టీలకు ప్రజలందరూ బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

# చావో రేవో తేల్చుకుంటాం...

**వికలాంగుల రాజకీయ రిజర్వేషన్ సాధనకై అన్ని రాజకీయ పార్టీలపై తమ పోరాటం ఆగబోదనీ..**
**ఆమరణ నిరాహార దీక్షలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్**

వికలాంగుల రాజకీయ రిజర్వేషన్ సాధనకై రాజకీయ పార్టీలతో చావో రేవో తేల్చుకుంటామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడించారు సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం గుంపుల గ్రామంలో గాంధీ జయంతి రోజున రాజకీయ రిజర్వేషన్ సాధనకై 24 గంటల పాటు ఆమరణ నిరాహార దీక్షకు దిగిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ మాట్లాడుతూ 76 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుతున్న వికలాంగుల సమాజానికి అన్ని రాజకీయ పార్టీలు వికలాంగుల జనాభా ప్రాతిపదికన పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించేందుకు ముందుకు రావాలని ఆ క్రమంలో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ అన్ని రాజకీయ పార్టీలు వికలాంగులకు జనాభా ప్రాతిపదికను సీట్లు కేటాయించాలని సకలాంగుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలతో డిక్లరేషన్లు ప్రకటిస్తున్న రాజకీయ పార్టీలు వికలాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక డిక్లరేషన్లు ప్రకటించేందుకు ముందుకు రాకపోవడంతోనే సకలంగుల పాలకులు తమ వికలాంగుల సమాజం పట్ల వివక్ష చూపుతున్నారనేది స్పష్టమవుతోందని ముఖ్యంగా దేశంలో రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక సకలాంగుల పాలనలో సరైన




సంక్షేమ పథకాలు అందక వికలాంగుల సమాజం సమస్యలతో అల్లాడిపోతుంటే మా ఓట్లతోని గద్దెనెక్కిన రాజకీయ నాయకులు ఏనాడు పార్లమెంట్లో అసెంబ్లీలో తమ సమస్యల ఊసే ఎత్తకపోవడంతోనే తాము రాజ్యాధికార సాధనకై ఉద్యమించవలసిన పరిస్థితి దాపరించిందని కరోనా లాంటి కష్ట కాలంలోనూ వికలాంగుల సమాజం పట్ల కరుణ చూపిన నాయకుడే దేశంలో లేరని వికలాంగుల బతుకులు మారాలంటే చట్టసభల్లో వికలాంగులకు జనాభా ప్రాతిపదికన రాజ్యాధికారం దక్కాల్సిందేనని ఆ రాజ్యాధికార సాధనకై తాము ఎంతటి పోరాటానికైనా వెనకడుగు వెయ్య బోమని త్వరలోనే ఆంధ్ర రాష్ట్ర సాధకుడు పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో మరో మారు వరంగల్ కేంద్రంగా ఆమరణ దీక్షకు దిగేందుకు సిద్ధమవుతున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు కొల్లూరి ఈదయ్య బాబు, జిల్లా సీనియర్ నాయకులు పేర్ల సోమయ్య యాదవ్, జిల్లా నాయకులు మున్న మధు యాదవ్, ఆత్మకూరు మండల అధ్యక్షుడు గోగుల శేఖర్ రెడ్డి, మునగాల మండల అధ్యక్షుడు గోపిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి, సంఘం నాయకులు ఆరూరి బాబు, బండారు నాగరాజు, గుమ్మడవెల్లి ఆంజనేయులు, అలవాల రమేష్, మద్దెల గోపయ్య ,చక్కని నరసమ్మ, జక్కలి నరసమ్మ ,మాదాసు పద్మ ,శ్రీరాముల లింగయ్య, రాములమ్మ, మంగమ్మ సత్యనారాయణ, రంగయ్య, రవి, శ్రీనాథ్ బాబు, వెంకటేశ్వర్‌రావు, ధరణి కోట, ఈరమ్మ, హుస్సేన్ బి, సోమమ్మ, పెద్ద రాములు సైదులు, లలితమ్మ, రత్తమ్మ యుసిబి రమేష్, బిక్షం ముత్తారెడ్డి, లింగమ్మ, పుల్లయ్య, తిరుపతమ్మ విద్యమ్మ, చాంద్ బి, కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ఐ మల్లేష్ కు ఎస్.ఐ గా పదోన్నతి...

**-పదోన్నతి పొందిన మల్లేశం కు డిఎస్పీ ప్రకాష్ అభినందనలు...**

కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న మల్లేష్ ఎస్సైగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా మంగళవారం ఎస్సైగా పదోన్నతి పొందిన మల్లేశం కోదాడ డిఎస్పి కార్యాలయంలో డిఎస్పీ ప్రకాష్ ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పదోన్నతి పొందిన మల్లేష్ ను డిఎస్పి ప్రకాష్ అభినందించారు. త్వరలో మల్లేశం ఎస్సైగా పోలీస్ స్టేషన్ కు ఎలాట్ కానున్నారు.ఈ సందర్భంగా మల్లేష్ ను తోటి సిబ్బంది ప్రజాప్రతినిధులు మిత్రులు బంధువులు అభినందించారు.




# భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ బహుమతి

- మొదటి పేజి తరువాయి

బహుమతి గెలుచుకున్నవారికి నోబెల్ ఫౌండేషన్ 11 మిలియన్ల స్వీడిష్ క్రౌన్స్ (986,000 డాలర్లు) అందించనుంది. 2012లో ప్రైజ్ మనీని 10 మిలియన్ క్రౌన్స్ నుంచి 8 మిలియన్ క్రౌన్స్‌కు తగ్గించారు. 2017లో తిరిగి 9 మిలియన్ క్రౌన్స్, 2020లో 10 మిలియన్ క్రౌన్స్‌కు పెంచారు. ఇప్పుడు 11 మిలియన్లకు పెంచారు.

# ప్రపంచంలోనే అత్యంత పొడవైన ఎలక్ట్రిక్ ట్రాలీ బస్సులో ప్రయాణించిన నితిన్ గడ్కరీ...

- మొదటి పేజి తరువాయి

ఈ టెస్ట్ రైడ్ చేపట్టారని వివరించారు. ఈ బస్సు పొడవు 24 మీటర్లు. చెక్ రిపబ్లిక్ ఆటోమొబైల్ దిగ్గజం స్కొడా ఈ ఎలక్ట్రిక్ ట్రాలీ బస్సును అభివృద్ధి చేసింది. ప్రస్తుతం ఈ బస్సు ప్రయోగాత్మక దశలో ఉందని గడ్కరీ తెలిపారు. ఒక్కసారి ఇది రోడ్డెక్కితే, మెట్రో నగరాల్లో రవాణా ఎంతో చవకగా మారుతుందని వివరించారు. మెట్రో రైళ్ల మాదిరిగా ఈ బస్సులకు ప్రత్యేక ట్రాక్ లైన్లు ఉంటాయని, ఇవి నగరాల్లో తక్కువ ఖర్చుతో మెరుగైన రవాణా ప్రత్యామ్నాయాలుగా మారతాయని గడ్కరీ అభిప్రాయపడ్డారు. ఇలాంటి బస్సులతో ప్రజా రవాణా మౌలిక సదుపాయాలను మరింత విస్తరించవచ్చని తెలిపారు.

# మోదీ నోట చీకటి మిత్రుడి మాట బయటకు వచ్చింది

జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ అద్భుత విజయం సాధించిన తర్వాత కేసీఆర్ తన వద్దకు వచ్చి ఎన్డీయేలో చేరుతానని చెప్పారన్న ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలు తెలంగాణలో దుమారం రేపుతున్నాయి. మోదీ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్పందించారు. మోదీ నోట తన చీకటి మిత్రుడి మాట బయటకు వచ్చిందని విమర్శించారు. ఇప్పటికైనా ముసుగు తొలగి, నిజం బయటకు వచ్చిందన్నారు. మోదీ–కేసీఆర్‌ది ఫెవికాల్ బంధమని కాంగ్రెస్ చెప్పిందే నిజమైందన్నారు.

నిజామాబాద్ గడ్డపై మరోసారి ఈ బంధం బయటపడిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ చీకటి మిత్రులని, ఢిల్లీలో దోస్తీ చేస్తూనే గల్లీలో కుస్తీ పడుతున్నారన్నారు. ఇన్నాళ్లు తాము చెప్పిందే నిజమైందన్నారు. కేసీఆర్ ఎన్డీయేలో చేరాలని ప్రయత్నం చేసింది నిజమే... అలాగే వారిద్దరు మిత్రులేనన్నది అంతకంటే నిజమన్నారు. నిప్పులాంటి నిజం ఎప్పటికైనా బయటపడక తప్పదన్నారు.

# అనంతగిరి మండలం పాలారం గ్రామం నుండి 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ లో చేరిక

**పార్టీలో చేరిన ప్రతివారికి బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుంది**

**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**





అనంతగిరి మండలం పాలారం గ్రామం నుండి సుమారు 100 కుటుంబాలు పాలారం ఎంపీటీసీ మట్టపల్లి సైదులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి కుటుంబానికి బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు పార్టీలో చేరిన వారు మాజీ ఎంపీటీసీ మాదాసు వెంకన్న, మాదాసు ప్రవీణ్, వెంకటేశ్వర్లు, కందకట్ల రాజయ్య, కృష్ణయ్య, తిరుమలేష్, శివ, కడారి వెంకన్న, కంకణాల శ్రీనివాస్, మట్టపల్లి వీరయ్య, ఉమా, యాకూబ్ పాషా, సోమయ్య తదితరులు పార్టీలో చేరారు.

# ఉద్యోగులకు మధ్యంతర భృతి 18% పెంచాలి



ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు మధ్యంతర మృతి 18% పెంచాలని జిల్లా ఎస్ టి యు అధ్యక్షుడు బంధం వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ధనిక రాష్ట్రంగా చెబుతున్న తెలంగాణలో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఐదు శాతం అభ్యంతరం వృత్తి ప్రకటించడం ఒకవేళ ఉపాధ్యాయులను తీవ్ర నిరాశ గురిచేసిందని,ఇది ఒక రకంగా ఉపాధ్యాయులకు బిక్షం వేయడం లాంటిదే అని అన్నారు. సమైక్య రాష్ట్రా%శీ%లో ఏనాడు ఇంత తక్కువ ఐఆర్ ప్రకటించిన దాఖలాలు లేవన్నారు. కోరి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగం చిన్నచూపు చూడడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు. ఉద్యోగుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి 12 శాతానికి అయ్యాను పెంచడంతో పాటు పెండింగ్ లో ఉన్నవి వెంటనే విడుదల చేయాలని, పిఆర్పి బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్ కి ఓటు వేస్తే లిక్కర్ కు ఓటు వేసినట్టే....

- కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఈతప రాములు



**శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఈతప రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీ ఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే లిక్కర్కు ఓటు వేసినట్లేనని అని అన్నారు,రాష్ట్రములో బీఆర్ఎస్ పార్టీఅధికారంలోకి వచ్చినప్పటి నుంచి లిక్కర్ నలుమూలల ఏరులై పారుతుందని విమర్శించారు, ప్రభుత్వం సిగ్గుతో తల దించుకొని లిక్కర్ ని అరికట్టాలని, ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేస్తున్నారు

# 23 వ సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



**శుభ తెలంగాణ :**పక్షపాతం లేకుండా –నిష్పాక్షికంగా సందయ్య మెమోరియల్ ట్రస్ట్ సేవలు అందరికీ అందుతాయి లిట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్

ఈరోజు వివేకానంద నగర్ డివిజన్ పీజేఆర్ ఫంక్షన్ హాల్ నందు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని స్థానిక బిజెపి పార్టీ నేతలతో కలిసి ప్రారంభించి దాదాపు 500 మందికి కంటి అద్దాలను ట్రస్టు చైర్మన్ బిక్షపతి యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులాలు, మతాలు ,పార్టీలు చూడకుండా అన్ని వర్గాలకు చెందిన ప్రజలకు ముఖ్యంగా పేద ప్రజలకు సేవలు అందించడానికి సందయ్య మెమోరియల్ ట్రస్ట్ సదా మీ సేవలో ఉంటుందని తెలుపుతూ. నేటి రాజకీయ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని అభివృద్ధిని పక్కనపెట్టి రాజకీయ వ్యభిచారులుగా మారారని ఎద్దేవ చేస్తూ ప్రజా ప్రతినిధి అంటే ప్రజలకు సేవ చేసే సేవకుడని దానిని మరువకుండా ప్రజాసేవ ,అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి ముందుకు సాగాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు, లక్ష్మారెడ్డి, కల్పనా గౌడ్, గోపాల్ రావు , శ్రీహరి యాదవ్, మనోజ్, దేవ భూషణం,మూకయ్య, ఎర్ర లక్ష్మయ్య, పాలమూరి భాస్కర్, సతీష్, రాజు, కళ్యాణ్, శ్రీనివాస్, దయాకర్, మార్ల శీను, బొట్టు శ్రీనివాస్ ,గణేష్, జితేందర్, కళ్యాణ్, గణేష్, సాయి, తిమ్మయ్య, లక్ష్మణ్, బంటి, లలిత రెడ్డి, మమత, రేణుక సంధ్య ,శృతి, జయశ్రీ, శాలిని, మొదలగు వారు పాల్గొన్నారు.

# సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై చింతపట్ల గ్రామస్తులు...

**స్వచ్ఛందంగా టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక..**



**శుభ తెలంగాణ :**తుక్కుగూడ సభలో సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా చింతపట్ల గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం తొర్రూర్ క్యాంపు ఆఫీసులో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని చింతపట్ల గ్రామం నుంచి వివిధ పార్టీలకు చెందిన నాయకులు స్వచ్ఛందంగా మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని మల్ రెడ్డి రంగారెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఏ సర్వే చూసినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో 90 పైగా అసెంబ్లీ సీట్లను కైవసం చేసుకొని అధికారాన్ని చేపట్టడం ఖాయమని స్పష్టం చేశారు. ప్రజలు పుటకో మాట చెప్పే.. ముఖ్యమంత్రి కేసీఆర్ గద్దె దించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. అనేక పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి గ్రామంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల స్థలాలు అందజేస్తామని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల కార్డును ప్రజలంతా తమ వద్ద ఉంచుకోవాలని.. వాటిని ప్రతి కుటుంబానికి అందజేస్తామని తెలిపారు. పార్టీలో చేరిన వారు మస్కు వినోద్ కుమార్, మస్కు యాదయ్య, మస్కు చంటి, తొట్టి సత్తయ్య, పుల్లగల బాలయ్య, ఎకలం వెంకటేష్, కవలి వినోద్ కుమార్, మచ్చ నర్సింహ్మా, మస్కు రవి, మస్కు రాము, మస్కు సాయి, మాదగోని జంగయ్య, మాదగోని గిరి, మాదగోని హరి, మాదగోని యాదయ్య, మస్కు లింగం, మెరుగు మహేష్, పైద్యం శివ సాగర్, కె. రఘు, మాదగోని గారికేశ్, లక్కీ మల్ల రెడ్డి, కుమ్మం సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ

**శుభ తెలంగాణ :**ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెస్ట్ సాయి నగర్, ఈస్ట్ సాయి నగర్, తులసి నగర్, తులసి నగర్,%+టా=% నగర్ ,జన్మ భూమి కాలనీ, గణేష్ నగర్,ఉజ్జహిని మహంకాళి నగర్, గాంధీ నగర్, కమలమ్మ బస్తి ,మహావీర్ నగర్, ఇంద్రహిల్స్ కాలనీ, మహంకాళి నగర్,జయ నగర్ కాలనీలలో రూ. 2 కోట్ల 30 లక్షల రూపాయల అంచనావ్యయంతో చెపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గదర్శకం లో మంత్రి %ఖు=% సహకారం తో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా ఆల్విన్ కాలనీ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ ఈ రోజు సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాల సంతోషకరం అని అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని ,సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది



కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని ప్రభుత్వ విప్ గాంధీ చెప్పడం జరిగినది. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విప్ గాంధీ పునరుద్ఘాటించారు.

**శంకుస్థాపన చేసిన కార్యక్రమాల వివరాలు :**

**మంజూరైన అభివృధి పనుల వివరాలు....**

1. వెస్ట్ సాయి నగర్, ఈస్ట్ సాయి నగర్, శ్రీ తులసి నగర్, తులసి నగర్,%+టా=% నగర్ కాలనీల లో రూ.94 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు
2. జన్మభూమి కాలనీ, గణేష్ నగర్,ఉజ్జహిని మహంకాళి నగర్, గాంధీ నగర్, కమలమ్మ బస్తి ,మహావీర్ నగర్, లో రూ. 80 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు
3. ఇంద్రహిల్స్ కాలనీ, మహంకాళి నగర్,జయ నగర్ కాలనీలలో రూ. 56.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు

పైన పేర్కొన్న సీసీరోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుంది అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ పసుపు బోర్డు ప్రకటనతో రైతులు సంబరాలు



**శుభ తెలంగాణ :**దశాబ్దాల కాలం నుండి పరిష్కారం కానటువంటి నిజామాబాద్ తదితర ప్రాంతాలకు అవసరమైన పసుపు బోర్డు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కృషి వల్ల భారత ప్రధాని నరేంద్ర మోడీ రైతుల కోసం పసుపు బోర్డు ను ప్రకటించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ వలిగొండ కిసాన్ మోర్చా అధ్యక్షులు రావుల పద్మా రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పడమటి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుంచి పరిష్కారం కానటువంటి సమస్యకు పరిష్కారం చూపుతూ నరేంద్ర మోడీ ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. కెసిఆర్ ప్రభుత్వం అబద్దాలతో కాలం గడుపుతూ రైతులను ప్రజలను మోసం చేస్తూ పాలన సాగిస్తున్నారని. ప్రజల కోసం మోడీ తీసుకున్న సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడానికి కేసీఆర్ కుట్రపూరిత ఆలోచన చేస్తున్నారు. పేద ప్రజల కోసం జన్ ధన్ యోజన, ఆయుష్మాన్ భారత్, ఉజ్వల గ్యాస్ యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పథకం, అటల్ జీ పెన్షన్ యోజన తదితర అనేకమైన పథకాలను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు రాబోయే కాలంలో కేంద్రంలో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తప్పకుండా ఏర్పడుతుంది. ప్రజలకు ఉచిత విద్య వైద్యము అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సత్తయ్య, పార్లమెంటు బోనగిరి కన్వీనర్ బందారపు లింగస్వామి, భువనగిరి నియోజకవర్గం కో కన్వీనర్ రాచకొండ కృష్ణ, వలిగొండ ఉపసర్పంచ్ మైసొల్ల మచ్చగిరి మంద నరసింహ, బచ్చు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి వెంకటేశం, బందారపు రాములు, ఎర్రబోలు జంగయ్య, భాషవాడ బిక్షపతి, దయ్యాల వెంకటేశం, పోలు నాగయ్య, జక్క పద్మారెడ్డి, సోలిపురం జనార్ధన్ రెడ్డి, మల్లయ్యఉ మైసోల్ల రామనర్స్, బొడిగే ఆనంద్, దంతూరి దుర్గయ్య, నరేష్ రెడ్డి, మందడి రంజిత్ రెడ్డి, పాటి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో దీక్షలు ప్రారంభం



**శుభ తెలంగాణ ::**గీసుగొండ మండలం ఉకల్ శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నేటి నుంచి అనగా మంగళవారం 41 రోజుల నాగస్వాముల దీక్షలు ప్రారంభం అని ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల సుదర్శన చార్యులు తెలిపారు. ఈ సందర్భంగా నాగేంద్ర స్వాములు ఈరోజు మాలాధారణ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీ హర్ష. కమిటీ సభ్యులు. నాగస్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం

**శుభ తెలంగాణ :**కోట్ల నిధులతో గచ్చిబౌలి డివిజన్ ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం.... గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ..

గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 8 కోట్ల 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా పాల్గొని శంకుస్థాపన చేసిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మరియు ప్రభుత్వ విప్,శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ.

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 8.25 కోట్లతో నూతనంగా చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మరియు ప్రభుత్వ విప్,శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిలుగా పాల్గొని శంఖుస్థాపనలు చేశారు. మొదటగా నల్లగండ్ల హుడా కాలనీ లో రూ 7 కోట్ల 65 లక్షల అంచనా వ్యయంలో చేబట్టబోయే 1500 మీటర్లు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, గోపనపల్లి గల అవంతిక గోదావరి అపార్ట్మెంట్స్ లో రూ.30 .00 లక్షలతో చేబట్టబోయే మంచి నీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు,గోపనపల్లి తండా లో రూ.30 .00 లక్షలతో చేబట్టబోయే మంచి నీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని, మరియు ప్రభుత్వ విప్,శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ కాలనీలను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. పెరుగుతున్న జనాభా దృశ్య డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని , ప్రజలకు




ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి గారు చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయి బాబా,జలమండలి,మేనేజర్ అభిషేక్ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు , మహిళ నాయకులు ,మహిళ కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు,అభిమానిలు ,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నిధులు విడుదలైన ఉపసర్పంచ్ బిల్లులపై సంతకాలు పెట్టక...

- ఉప సర్పంచ్ తో ఇబ్బందులు..?
- ఏడాదిగా ఎదురుచూపు


**శుభ తెలంగాణ :**కొందరు గ్రామాభివృద్ధి కోసం.. మరికొందరు రాజకీయ పలుకుబడి కోసం సర్పంచ్ గా బరిలో దిగి గెలిచారు. గెలిచినప్పటి నుంచి ఏదో ఒక అభివృద్ధి పని చేస్తూనే ఉన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన ఉపసర్పంచ్ తో బిల్లులపై సంతకాలు పెట్టక.. సర్పంచ్ ఇబ్బందులుపడుతున్న సంఘటన మండలంలోని నర్సింహులపేట మేజర్ గ్రామపంచాయతీలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలకు వెళితే.. గత ఏడాది ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని ఎస్సీ హాస్టల్ కి వెళ్లే దారిలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, గ్రహించిన సర్పంచ్ రజిత నాలుగు మోరిలను వేశారు. ఈ పనిని జులై 2022న సర్పంచ్ వేయించారు. ఈ పని కోసం రూ. 1 లక్ష 20 వేలు కాగా, నెట్ పేమెంటు రూ. 1లక్ష 5 వేలు రికార్డును ఏఈ చేసినట్లు తెలుస్తుంది. గత పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, గత ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి నిర్లక్ష్యంతో పేమెంట్లు ఆపినట్లు సమాచారం. ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి ఉపేందర్ రెడ్డి వచ్చాక సెప్టెంబర్ 2023న నోట్ ఫైల్ పై సర్పంచ్, ఉప సర్పంచ్ కలసి సంతకం చేయాల్సి ఉంటుంది. కానీ ఉపసర్పంచ్ సంతకం చెయ్యట్లేదని సర్పంచ్ ఆరోపిస్తున్నారు. ఉప సర్పంచ్ కి సంబంధించిన వీధిలైట్లు బిల్లులను సర్పంచ్ సంతకంతో పెట్టించుకున్నాడని ఆమె ఆరోపించారు. 20 రోజులుగా ఉపసర్పంచ్ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సర్పంచ్ రజిత వాపోతున్నారు. రోజులు గడుస్తున్న కొద్ది ఉప సర్పంచ్ సంతకం పెట్టకపోవడం పలు విమర్శలకు దారితీస్తుంది. ఏడాది నుంచి గ్రామంలో ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని ఎస్సీ హాస్టల్ కి వెళ్లే దారిలో మొరిలను సర్పంచ్ సొంత డబ్బులతో చేపించారు. ఇవ్వాలో, రేపో బిల్లులు వస్తాయంటూ ఎదురుచూశామని, కానీ ఇప్పటి వరకు నగదు రావడం లేదనీ వాపోతున్నారు. వేసిన మొరిలను ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి తీయించినట్లు ప్రజలు, ప్రజా ప్రతినిధులు బహిరంగ ఆరోపిస్తున్నారు. పిఆర్ ఏఈ సలహా మేరకు ఎస్సీ హాస్టల్ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని నీరు నిలవడంతో మోరీలు వేసినట్లు, వేసిన మోరిలను సర్పంచికి తెలవకుండా గతంలో పనిచేసిన ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి తీయించినట్లు ఆమె ఆరోపించారు. కనీస సమాచారం ఇవ్వకుండా ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీఓ సోమ్లాల్, గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ కలిసి మోరిలను తీసివేసినట్లు ఆమె తెలిపారు. చేసిన పనికి బిల్లు ఇవ్వాల్సి ఉండగా.. ఎంపీఓ, పిఆర్ ఏఈ గ్రామ తీర్మానంపై సంతకం పెట్టారు. ఏఈ నర్సింగ్ నాయక్ రికార్డ్ చేయగా, డిఈ చెక్ మేజర్ చేసిన, నోట్ ఫైల్ పై ఉపసర్పంచ్ సంతకం పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇటీవల ఎస్జిఎఫ్ నిధుల నుంచి అదే మోరిగుండా ఎస్సీ హాస్టల్ వరకు సైడ్ డ్రైనేజీ మంజూరైనట్లు సమాచారం. గతంలో పనిచేసిన ఎంపిడిఓ నిర్లక్ష్యం వల్లనే ఇదంతా జరిగినట్లు స్థానిక సర్పంచ్ వేముల రజిత ఆరోపిస్తున్నారు. ఎంపీడీవో తీరు వల్ల గ్రామంలో అనేకమైన సమస్యలు ఉత్పన్నమయ్యాయని ఆమె ఆరోపించారు. పెండింగ్లో పనులు పెట్టడానికి ఎంపీడీవో రాజకీయం చేసినట్లు, అట్టి మోరిలను వేస్తేనే సంతకం పెడతా అని ఉపసర్పంచ్ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని సర్పంచ్ రజిత ఆరోపిస్తున్నారు. ఇదే విషయంపై ఎంపీఓ సోమ్లాల్ ను వివరణ అడగా.. గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ మురుగునీరు దుర్వాసన రావడంతో మోరీలు తీయించినట్లు ఆయన తెలిపారు. అయినప్పటికీ ఆ నీరు పోవట్లేదని, ఎస్సీ హాస్టల్ గేటు దగ్గర కిందికి ఉండడం, మోరీలు వేసిన ప్రాంతంలో మిషన్ భగీరథ పైప్ లైన్ ఉండడంతో నీరు పోవడం లేదని ఆయన తెలిపారు. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు జోక్యం చేసుకొని వేసిన మోరీలకు రూ.1 లక్ష 5 వేల రూపాయల బిల్లులను మంజూరు చేయవలసిందిగా ఆమె కోరుతున్నారు.






## వార్డు, బూత్ స్థాయి అధ్యక్షులకు నియామక పత్రాల అందజేసిన: టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి..

తుర్కయంజాల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో



**శుభ తెలంగాణ :**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీ లో మంగళవారం టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాలనుసారం తుర్కయంజాల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వార్డు, బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం తుర్కయంజాల్ లోని జెబిఆర్ కన్వెన్షన్ హాల్లో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి విచ్చేసి నూతనంగా ఎన్నికైన వార్డు, బూత్ స్థాయి అధ్యక్షులకు నియామక పత్రాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలపై కాబోయే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, భట్టివిక్రమార్కలు ఈ ఆరు గ్యారెంటీ పథకాలపై సంతకాలు చేశారని ఈ 6 గ్యారంటీలలో భాగంగా గృహలక్ష్మి కింద ఇల్లు, 500 రూపాయలకే గ్యాస్ కనెక్షన్, రైతు భరోసా పై 15 వేల రూపాయలను, చేయుత పెన్షన్ ద్వారా 4000 రూపాయలు ఇస్తామని, యువ వికాసం ద్వారా 5 లక్షల రూపాయల భరోసాను కూడా అందిస్తామని వారు అన్నారు. 2018 ఎన్నికలలో కొద్ది మెజార్టీతో ఓడిన ఈ ఎన్నికల్లో కచ్చితంగా భారీ మెజార్టీతో గెలుపొందుతామనే దీమతో కార్యకర్తలు ఉండాలని వారు అన్నారు. గెలుపు కోసం ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు, ఒక సైనికుల్లాగా పనిచేయాలని అన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మొన్న తుక్కుగూడ లో జరిగిన సభనే నిదర్శనం అని అన్నారు. నూతనంగా నియమితులైన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ స్కీములను గడప గడపకు తీసుకెల్లి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత బూత్ స్థాయి అధ్యక్షుల పై ఉంటుందని అన్నారు. అలాగే ప్రతిఒక్క కార్యకర్త దేశంలో, రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఇబ్రహీంపట్నం జెడ్పిటిసి భూపతిగళ్ళ మహిపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాద్ రెడ్డి, పీసీసీ సభ్యులు, కౌన్సలర్ కాకుమాను సునిల్, ఫ్లోర్ లీడర్, కౌన్సలర్ కోశిక ఐలయ్య, కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్, బ్లాక్ అధ్యక్షులు బాలాచారి, మంకాల దాస్, ఓబీసీ ప్రెసిడెంట్ సుబ్బురు పాండు, వర్కింగ్ ప్రెసిడెంట్లు కొంతం వెంకట్ రెడ్డి, దర్శన్ మంగ్లా నాయక్, ప్రధాన కార్యదర్శి ఓర్సు శ్రీనివాస్, నాయకులు కుంట గోపాల్ రెడ్డి, సామ భీమ్ రెడ్డి, పూజారి శంకరయ్య గౌడ్, రేవల్లి యాదగిరి, గుడ్ల అర్జున్, వెంకట్ రెడ్డి, వాసు, గుండ శ్రీశైలం, కొత్తకుర్మ కుమార్, గుండ నరసింహ, వెంకటేష్ గౌడ్, వెంకట్రావ్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్ ని వెంటనే విడుదల చేయాలి



- చేయకపోతే ఈ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో చిత్తుగా ఓడిస్తాం
- రామన్నపేటలో BC సంఘం, BSP పార్టీ ఆధ్వర్యంలో వేలాది మందితో పెద్ద ఎత్తున రాస్తారోకో

**శుభ తెలంగాణ :**రామన్నపేట విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న 6000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని రామన్నపేటలో %ంఎ, ర్, ఎఎ% సంక్షేమ హాస్టల్ ఏర్పాటు చేయాలని చుట్టూ ఉన్న గ్రామాల నుంచి కాలేజ్ టైంలో బస్సులు నడపాలని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో రాస్తారోకో
బీసీ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాస్తారోకోలో ముఖ్య అతిథులుగా %దీూ% పార్టీ మండల ప్రెసిడెంట్ మేడి సంతోష్ కుమార్ మరియు నాయకులు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజులు ఇవ్వకుండా విద్యకు దూరం చేస్తుంది అన్నారు,స్త్రైవర్లకు ఫ్లైఓవర్లకు మిషన్ భగీరథ మిషన్ కాకతీయలకు లక్షల కోట్లు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇస్తానందుకు డబ్బులు లేవని చేతులు దులుపుకుంటుందిఈ ప్రభుత్వం,తెలంగాణ కోసం 1400 మంది విద్యార్థులు అమరులై కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో విద్యార్థులు బిచ్చం ఎత్తుకునే పరిస్థితి తయారయింది రాష్ట్రంలో,,ఈ కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో కేజీ టు పీజీ ఉచిత విద్య నిరుద్యోగులకు 3000 నిరుద్యోగ భృతి అని ఓట్లు వేయించుకొని గెలిసాక అవన్నీటిని తుంగలో దొరికింది సంక్షేమ హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం మాయం చేసింది రాజకీయంగా ఆర్థికంగా విద్యా వైద్య పరంగా ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్యాయం చేసింది ప్రభుత్వం ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి నిరుద్యోగ భృతి 3000 ఇవ్వాలి కేజీ టు పీజీ ఉచితవిద్య అమలు చేయాలి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి మెగా డీఎస్సీ ని వేయాలని జనాభా తమాషా ప్రకారం గా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి లేనియెడల పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం లిఈ సమావేశంలో బీఎస్పీ మండల్ మహిళా అధ్యక్షురాలు కక్కరేని శిరీష,గట్టు రమేష్, బందెల అనిత, మేడి నరేష్, మాదం లింగస్వామి, సిరిపురం కృేమహేష్, నరసింహ యాదవ్,భాస్కర్, రమాదేవి, ఉదయ్ శ్రీ, కృష్ణవేణి, ప్రత్యూష, వంశీ, మనిత,తదితరులు పాల్గొన్నారు

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కి వినతిపత్రం అందజేసిన గోలిగూడెం గ్రామస్తులు

గోలిగూడెం గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని వినతి

**శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామ పంచాయతీలో మధిర గ్రామంగా ఉన్న గోలిగూడెంను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ అఖిలపక్ష నాయకులు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు హైదరాబాదులో ఈరోజు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా గ్రామానికి చెందిన అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ పులిగిల్ల గ్రామంలో మధిర గ్రామంలో గోలిగూడెం ఉండడం జరిగిందని దీనివల్ల గ్రామంలో ఉన్న సుమారు 100 కుటుంబాలు రేషన్ కోసం గానీ మరియు పెన్షన్ల కోసం గాని ఇతర అవసరాల కోసం రెండు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పులిగిల్లకు పోవడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గోలిగూడెం గ్రామానికి గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడానికి అన్ని అర్హతలు ఉన్నాయని వెంటనే ప్రభుత్వం ఆలోచించి నూతన గ్రామ పంచాయతీగా గ్రామపంచాయతీ



ఎన్నికల వరకు ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొంత తిరుమల్ రెడ్డి గ్రామ అఖిలపక్ష నాయకులు కొలను వెంకట్ రెడ్డి, కొంతం ప్రభాకర్ రెడ్డి, కందాడి అంనతరెడ్డి,కంచి రాములు,కంచి యాదయ్య, కంచి శ్రీధర్,పన్నాల రాంరెడ్డి,కొంతం వెంకట్ రెడ్డి,శేఖర్ రెడ్డి పిన్నింటి మహేందర్ రెడ్డి, మన్నెం ప్రకాష్ రెడ్డి, తుమ్మల నర్సింహ రెడ్డి,
బల్గురి మహేందర్ రెడ్డి, మన్నెం జైపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## మునుగోడు నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- దళిత బంధు నిరంతర ప్రక్రియ
- దండు మల్కాపురం, ధర్మోజి గూడెం గ్రామాలలో పర్యటన
- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత
- మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి






**శుభ తెలంగాణ :**దళితులు ఆర్థిక పరిపుష్టి సాధించాలని మహోన్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం నిరంతర ప్రక్రియ అని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం, ధర్మోజి గూడెం గ్రామాలను మంగళవారం ఎమ్మెల్యే పర్యటించారు. దండు మల్కాపురం గ్రామంలో రూ.1కోటి హెచ్ఎండిఏ నిధులతో 12వ వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో ఏడుగురికి రూ.2లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. తూప్రాన్ పేట గ్రామానికి చెందిన నలుగురికి రూ.1లక్ష విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఎస్సీ కమిటీ హాల్ కు రూ.5లక్షలు, గౌడ సంఘం భవనానికి రూ.5లక్షలు, రజక సంఘం భవనానికి రూ.5లక్షలు చొప్పున కేటాయించి భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ధర్మోజిగూడెం గ్రామంలో పర్యటించారు. అండర్ డ్రైనేజీలు, సిసి రోడ్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తున్నానన్నారు. దళిత బంధు నిరంతర ప్రక్రియ అని, దళితులు ఆర్థిక పరిపుష్టి సాధించే వరకు కొనసాగుతుందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలోని గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయ న్నారు. ధర్మోజి గూడెం గ్రామంలో దళిత బంధు పై గ్రామస్తులు అడుగగా స్పందించిన ఎమ్మెల్యే గ్రామంలో చాటింపు వేయించి, అందరి సమక్షంలో సమావేశం నిర్వహించి, ఎన్నుకున్న సభ్యులకు తీర్మానం చేసి ఇస్తే, వారికే దళిత బంధు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు వెల్వర్తి యాదగిరి, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు, పిఏసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అల్మాస్ పేట కృష్ణ, ధర్మోజి గూడెం ఉప సర్పంచ్ కొంతం రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తుల సింహాద్రి, సామిడి బుచ్చిరెడ్డి, ఐతరాజు లింగస్వామి, ముప్పిడి నరేందర్ గౌడ్, పిసాటి భూపాల్ రెడ్డి, చెన్నోజు రాఘవేంద్ర చారి, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సాయికృష్ణ, జంగం శేఖర్, దండు మల్కాపురం ఉప సర్పంచ్ మల్కాజ్ గిరి కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు ఈడ్డుల మస్తాన్ బాబు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బోయిని లింగస్వామి యాదవ్, ఐతరాజు లింగస్వామి, హరిప్రసాద్, వెంకట్ రెడ్డి, శిగ మహేష్ గౌడ్, సాయి, శివ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## యాదాద్రి జిల్లా కబడ్డి అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా బుర్ర మహేందర్ యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక

**శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా 2023 నుండి 2024 వరకు నూతన కబడి అసోసియేషన్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షునిగా గొంగిడి మహేందర్ రెడ్డి గారిని చైర్మన్ గా పైలా శేఖర్ రెడ్డి గారిని ఉపాధ్యక్షుడిగా బుర్ర మహేందర్ .. వలిగొండ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన బుర్ర మహేందర్ యాదవ్ గత 20 సంవత్సరాలుగా కబడ్డీ క్రీడాకారుడిగా గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి ప్రో కబడ్డీ ప్రీమియర్ లీగ్ తనదైన శైలిలో తన క్రీడను పెంపొందించుకుంటూ రాష్ట్ర స్థాయి వరకు ఎదగడం జరిగింది అదే క్రీడాకారుడు ఈరోజు యాదాద్రి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం తన క్రీడకు గుర్తింపు దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు గ్రామీణ స్థాయిలో పేద కుటుంబం నుంచి వచ్చిన క్రీడాకారునికి ఈరోజు యాదాద్రి జిల్లాలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు పదవి గుర్తింపు రావడం ...కబడ్డీ క్రీడా వలనే గుర్తు చేసుకోవడం జరిగింది.. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించినటువంటి ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ అసోసియేషన్ మరియు జిల్లా కమిటీ క్రీడాకారులకు ప్రతి సమయంలో వెండి అంటూ ఉంటే మా వంతు సహాయ సహకారాలు అన్ని విధాలుగా అసోసియేషన్ కి అందుబాటులో ఉండి చేస్తామని మాట ఇవ్వడం జరిగింది.



## వలిగొండ మండల తహసిల్దార్ నీ కలిసిన రేషన్ డీలర్ల సంఘం

**శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు పాశం స్వామి, జనరల్ సెక్రెటరీ ఎండి జహంగీర్ ఆధ్వర్యంలో వలిగొండ మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పాశం స్వామి మాట్లాడుతూ రేషన్ డీలర్ల పలు సమస్యలను తాహాసిల్దార్ కి వివరించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొనడం జరిగింది.



# ఎన్నికల హామీలపై బీఆర్ ఎస్ , బిజెపి పార్టీలను నిలదీయండి

- జనగణన చేయకుండా మహిళా బిల్లు ఎలా ప్రవేశపెడతారు
- పేద,మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందటం లేదు
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు,మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**.తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోయి ఇష్టానుసారంగా పరిపాలన సాగిస్తూ ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. సిపిఎం చౌటుప్పల్ మండల రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ
కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర విభజన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇచ్చి, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి, మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియా నినాదాలతో ప్రజల వద్దకు వచ్చి అనేక హామీలను ఎన్నికల మేనిఫెస్టోలో చూపించి గెలిచిన తర్వాత విభజన హామీలను అమలు చేయకుండా, ఏటా రెండు కోట్ల మాట ఊసే లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కాకుండా ప్రజల మధ్యన మతం పేరుతో, కులం పేరుతో వైశ్యామ్యాలను రెచ్చగొడుతూ ప్రజల ఐక్యత దెబ్బతీసే విధంగా బిజెపి పరిపాలన ఉందని వారు మండిపడ్డారు. దేశంలో ప్రవేశపెట్టిన మహిళా బిల్లు విషయంలో జనగణన పూర్తి చేయకుండా మహిళా రిజర్వేషన్ బిల్లును ఎలా అమలు జరుపుతారని వారు ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చినటువంటి హామీలను బిజెపి ప్రభుత్వం విస్మరించి రాష్ట్రాల హక్కులను కాల రాయాలని చూస్తుందని వారన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ పథకాలను పార్టీ పథకాలుగా మార్చేసి అర్హులకు కాకుండా పార్టీ అన్యాయులకే ప్రభుత్వ పథకాల ఇవ్వడం అర్హులను మోసం చేసినట్టే అని, అదేవిధంగా రాష్ట్రంలో దారిద్రరేఖకు ఇంకా డెబ్బై శాతం మంది పేద మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వ పథకాలకు నోచుకోక, పథకాలకు ఆమడ దూరంలో ఉన్నారని వారు అన్నారు. అదేవిధంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలు విషయంలో గ్రామ గ్రామాన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను నిరసనల ద్వారా ప్రజల మధ్యన ఎండగట్టాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు మండల కార్యదర్శి గంగదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా, గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు, తడక మోహన్, చీరిక సంజీవరెడ్డి, రాగిరు కిష్టయ్య, బొజ్జ బాలయ్య, సీనియర్ నాయకులు,చిట్యాల బుచ్చిరెడ్డి, జక్కిడి రాంరెడ్డి, కందాల రవీందర్ రెడ్డి, భీమిడి ప్రభాకర్ రెడ్డి, పొట్ట శ్రీను, పల్లె మధుకృష్ణ, ఆదిమూలం నందీశ్వర్, చింతల సుదర్శన్, కొండే శ్రీశైలం, చెన్నబోయిన వెంకటేశం, పల్లె శివ, మీసాల శ్రీను, అంతటి అశోక్, బోయ యాదయ్య, రత్నం శ్రీకాంత్, చీరిక అలివేలు, నందగిరి వసంత, పద్మ, యాదమ్మ, సిద్ధగొని శ్రీకాంత్, ఎల్కరాజు యాదగిరి, కొంతం శ్రీనివాస్ రెడ్డి, ఇట్టబోయిన శేఖర్, గండం మహేష్, కాసం వెంకటేష్, దెబ్బేటి బక్కయ్య, కోమటి గోవర్ధన్, పల్సం దశరథ, శంకరయ్య, పెరియార్ రాజు, పిట్టల లక్ష్మయ్య, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్ రెడ్డి మృతి బాధాకరం

వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపిన మంత్రి ఎర్రబెల్లి



**శుభ తెలంగాణ :**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రాజకీయ కురువృద్ధ నేత, ప్రస్తుత వికారాబాద్ జిల్లా, పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి తండ్రి కొప్పుల హరీశ్వర్ రెడ్డి మృతి బాధాకరమని రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం వారి ద్వాదశ దినకర్మ సందర్భంగా వికారాబాద్ జిల్లా పరిగి లో వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. హరిశ్వర్ రెడ్డి కుమారులు పరిగి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, అనిల్ రెడ్డి లను పరామర్శించారు. ఈ సందర్భంగా వారితో వున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. కొప్పుల హరీశ్వర్ రెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# మధ్యంతర భృతి ని ఇరవై శాతం ఇవ్వాలి,

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం డిమాండ్.




**శుభ తెలంగాణ :** తొర్రూర్ డివిజన్ కేంద్రం లోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జరిగిన సమావేశం లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ.,రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల కు ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెప్పుకుంటు ఐదు శాతం మధ్యంతర భృతి ని ప్రకటించడం శోచనీయ మని,కనీసం ఇరవై శాతం మధ్యంతర భృతి ని ప్రకటించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు ఈ సందర్భం గా ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ లో ఉన్నటు వంటి మూడు డిఏ లు మొత్తం కలిపి 10.92 శాతం వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భం గా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు జివిలికపల్లి నరహరి,తొర్రూర్ మండల ప్రధాన కార్యదర్శి ఆకోజు అరుణ్,కుమార్,ఉపాధ్యాయులు,ఎల్లేష్,భాస్కర్,శ్రీనివాస్,ఉపేందర్,ఖాదర్,విజయ్,కుమార్,మల్లేశం,శ్రీశైలం,నరేష్,రాజేశ్వరి, రజిత,భాగ్యలక్ష్మి,తదితరులు,పాల్గొన్నారు.

# బిఎస్పీ దంతాలపల్లి మండల అధ్యక్షులుగా ఎర్పుల పవన్

బిఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు



**శుభ తెలంగాణ :**బహుజన్ సమాజ్ పార్టీ దంతాలపల్లి మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన ఎర్పుల పవన్ ని నియమించినట్లు బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరశురాములు తెలిపారు. ఈ సందర్భంగా ఐనాల పరశురాములు మాట్లాడుతూ పార్టీ నిర్మాణంలో భాగంగా దంతాలపల్లి మండల అధ్యక్షులుగా ఎర్పుల పవన్ ను నియమించినట్లు తెలిపారు. ఈసందర్భంగా బిఎస్పీ నూతన మండల అధ్యక్షులు ఎర్పుల పవన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను బిఎస్పీ దంతాలపల్లి మండల అధ్యక్షులుగా నియమించినందుకు నా నియమానికి సహాయ,సహకారాలు అందించిన పార్టీ జిల్లా నియోజకవర్గ మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు నేను అందరికీ అందుబాటులో ఉంటూ పార్టీ నిర్మాణంకోసం నా వంతు కృషి చేస్తానని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి లక్ష్యాలను ప్రజలకు చేరవేసేందుకు నిరంతరం శ్రమిస్తానని తెలిపారు.

# బడుగు బలహీనవర్గాల, ముస్లిం మైనార్టీల ఆశాజ్యోతి సీఎం కేసీఆర్



మహబూబాబాద్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్

**శుభ తెలంగాణ :**మహబుబాబాద్ జిల్లా కేంద్రం తన క్యాంపు కార్యాలయంలో మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో ముస్లిం మహిళలకు ప్రభుత్వం చే ఉచితంగా పంపిణీ చేయబడిన 120 కుట్టు మిషన్లను జిల్లా మైనార్టీ అధికారులతో కలిసి ముస్లిం మహిళ లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ....
సీఎం కేసీఆర్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల అభివృద్ధికి ఎంతో కృషి చేసిందని ముస్లిం మైనార్టీల పిల్లలు హాస్టల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని, ముస్లిం పర్వదినాలకు ప్రభుత్వం పేదవారికి ఉచితంగా బట్టలు పంపిణీ చేస్తున్నదనీ ముస్లింలందరూ ఎల్లవేళలా మొదటి నుండి సీఎం కేసీఆర్ వెంటే ఉన్నారని మరోసారి కూడా సీఎం వెంటే ఉండి రాబోయే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ని మూడోసారి సీఎంగా చేయాలన్నారు.
ఈ కార్యక్రమంలో...
మున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి గారు, కౌన్సిలర్లు, భారాస నాయకులు, ముస్లిం మైనార్టీ మత పెద్దలు మరియు తదితరులు ఉన్నారు.

# నిరుపేద కుటుంబానికి క్వింటాలు బియ్యం అందజేత



**శుభ తెలంగాణ :**చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామానికి చెందిన దోర్నాల రుద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆకాష్ ప్రజా ఫౌండేషన్ చిన్నకొండూర్ ఇంచార్జ్ గడ్డం వెంకటేష్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డికి సమాచారమిచ్చారు. వెంటనే స్పందించిన ఆకాష్ ప్రజా ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డి ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. రుద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రుద్రయ్య కుటుంబ సభ్యులకు క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. ఆకాష్ ప్రజా ఫౌండేషన్ రుద్రయ్య కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఆకాష్ ప్రజా ఫౌండేషన్ నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రుద్రయ్య కుమారులు ఆకాష్ ప్రజా ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకాష్ ప్రజా ఫౌండేషన్ డైరెక్టర్ నాగరాజు రెడ్డి, శేఖర్ రెడ్డి, సుధీర్, మధు, చింతల సురేష్, గడ్డం వెంకటేష్, ఆకాష్ ప్రజా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న ఏడుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

- 10540 రూపాయల నగదు స్వాధీనం..
- స్థానిక ఎస్సై గండ్రాతి సతీష్



**శుభ తెలంగాణ :**పేకాట ఆడుతూ ఏడుగురు వ్యక్తులు పట్టుబడిన ఘటన నర్సింహులపేట మండలంలో చోటుచేసుకుంది... పోలీసుల వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో నర్సింహులపేట డంపింగ్ యార్డ్ శివారు గుట్టల దగ్గర పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పట్టుకొని వారి దగ్గర నుండి 10540 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని స్థానిక ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు. పేకాట ఆడుతూ పోలీసులకు పట్టుబడిన వారి వివరాలు గడ్డం శ్రీను, రేఖ అనిల్, మల్లం జగన్, నీలి కుర్తి వెంకటరెడ్డి, గడ్డం వెంకన్న, వడ్డేపల్లి మల్లికార్జున్, మంద వీరన్న లపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. నర్సింహులపేట మండల కేంద్రంలో కొన్ని రహస్య స్థావరాల్లో పేకాట జోరుగా సాగుతున్నట్లు వినికిడి. వాటిపై కూడా పోలీసులు నిఘా పెట్టినట్లు సమాచారం.

# రామన్నగూడెం గ్రామంలో కొనసాగుతోన్న రేషన్ కార్డు లబ్ధిదారుల కేవైసీ..

- ప్రతి ఒక్కరూ కేవైసీ చేయించుకోవాలి డీలర్ ధర్మారెడ్డి



**శుభ తెలంగాణ :** (సాయి)తెలంగాణ రేషన్ కార్డు లబ్ధిదారుల కేవైసీ ప్రక్రియ కొనసాగుతుంది. ఈ సందర్భంగా రామన్నగూడెం రేషన్ డీలర్ ధర్మారెడ్డి మాట్లాడుతూ ఈ కేవైసీ ప్రక్రియను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం బోగస్ కార్డులను తొలగించడం కోసం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే కేవైసీకి ఎలాంటి గడువు విధించలేదు. కేవైసీ చేసుకుంటేనే రేషన్ వస్తుందని వార్తలు రావడంతో ప్రజలు రేషన్ షాప్ ముందు క్యూ కడుతున్నారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ప్రభుత్వం పకడ్బందీగా ఏర్పాటు చేస్తుంది. కార్డులో పేర్లు ఉన్న లబ్ధిదారులకే బియ్యం అందేలా చర్యలు తీసుకోనున్నారు.

